REPUBLIC HINDUSTAN

RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

మంగళవారం | 19.08.2025 | హైదరాబాద్ www.republichindustan.in

PUBLISHED FROM ADILABAD AND CIRCULATED TO NIRMAL | NIZAMABAD | KB-ASIFABAD | HYDERABAD | SIDDIPET | MANCHERIAL | PEDDAPALLY | WARANGAL | PALNADU |




ఓబులాపురం మైనింగ్ కేసు

మరోమారు సబితకు

## హైకోర్టు నోటీసులు

హైదరాబాద్, : మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీ-సులు జారీ చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది.

- అమెరికా చేరుకున్న ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, యూరప్ అగ్రనేతలతో కీలక సమావేశం
- రష్యాపై ఒత్తిడి పెంచి, శాశ్వత శాంతి సాధించడమే లక్ష్యమని వెల్లడి
- గతంలోలా భూభాగాలను వదులుకోబోమని జెలెన్స్కీ స్పష్టీకరణ
- ట్రంప్ వైఖరిపై, శాంతి ఒప్పందంపై యూరోపియన్ దేశాల ఆందోళన

ఢిల్లీ,: ఉక్రెయిన్‌లో యుద్ధాన్ని ముగించే దిశగా జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు కీలక దశకు చేరుకున్నాయి. రష్యాపై ఉమ్మడిగా ఒత్తిడి పెంచి, శాశ్వత శాంతిని సాధించే లక్ష్యంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్కీ సోమవారం వాషింగ్టన్‌లో అడుగుపెట్టారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో పాటు పలు యూరోపియన్ అగ్రనేతలతో ఆయన జరపనున్న ఉన్నత స్థాయి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.



యుద్ధం ముగించాల్సిందే..

ట్రంప్‌తో భేటీకి ముందు రష్యాకు

## జెలెన్‌స్కీ స్పష్టమైన సందేశం

2వ పేజీలో...



2వ పేజీలో...

రష్యా నుంచి ముడి చమురు

## కొనుగోలు

భారత్‌కు అమెరికా తీవ్ర హెచ్చరిక

- భారత్ చర్య ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్టేనని ఆరోపణ
- రష్యా, చైనాలతో భారత్ సన్నిహితంగా ఉంటోందన్న వైట్‌హౌస్ సలహాదారు
- వ్యూహాత్మక భాగస్వామిగా ఉండాలంటే అందుకు తగ్గట్టు నడుచుకోవాలని సూచన
- అమెరికా ఆరోపణలను తిప్పికొట్టిన భారత విదేశాంగ శాఖ
- అమెరికా, యూరోపా దేశాలూ రష్యాతో వ్యాపారం చేస్తున్నాయని కౌంటర్





- బిసి రిజర్వేషన్లు అడ్డుకునేందుకు ఇదో సాకు
- రాహుల్‌తో రాజకీయ వైరం ఉంటే తేల్చుకోండి
- బిసి రిజర్వేషన్లు మాత్రం అడ్డుకోవడం సరికాదు
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ శంకుస్థాపనలో సీఎం రేవంత్‌రెడ్డి

మత ప్రాతిపదికన రిజర్వేషన్లు

## ఇవ్వడం లేదు

హైదరాబాద్, : బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడమే లక్ష్యంగా ముస్లిం పేరుతో వాదనలు సృష్టిస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వైనార్టీల రిజర్వేషన్లు ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్ ఎలా అమలులో ఉన్నాయో కేంద్రం పరిశీలించాలని, అక్కడ తొలగించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. రాహుల్ గాంధీపై కోపం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవచ్చని, కేసులు పెట్టవచ్చని.. కానీ, ఆయన నమ్మిన బీసీ సాధికారత సిద్ధాంతాన్ని దెబ్బతీయొద్దని సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. విద్య, ఉద్యోగం, రాజకీయాల్లో బీసీలు ముందుకు రావడం రాహుల్ గాంధీ లక్ష్యమని, ఆ సూచనలను అమలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు.



సిఇసిపై అభిసంశనకు

## కాంగ్రెస్ సమాయత్తం

కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ ప్రకటన

న్యూఢిల్లీ,: ఓట్ల చోరీ జరిగిందని ఆరోపిస్తూ ఎన్నికల సంఘం లక్ష్యంగా విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తోన్న నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్(సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్‌పై అభిశంసనకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. దానికి సంబంధించి నోటీసును తీసుకువచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులు యోచన చేస్తున్నారని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఆ వ్యవహారంపై తాము త్వరలో నిర్ణయం తీసుకుంటామని కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్‌గఢీ మీడియాకు వెల్లడించారు.

2వ పేజీలో...



## మాటల యుద్ధం..

కేటీఆర్ వర్సెస్ రేవంత్

హైదరాబాద్, : తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి, ప్రతిపక్ష బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఉప్పు నిప్పులా ఉంటున్నారు. ప్రతీ విషయానికి ఒకరిపై ఒకరు వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలకు బాధ్యుడిని చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ విచుచుకుపడుతున్నాడు. ఇక రేవంత్‌రెడ్డి కూడా వీలు దొరికినప్పుడల్లా కేటీఆర్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారు. తెలంగాణలో వీరి మాటల యుద్ధం కామన్ అయింది. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పేరు ఎత్తకుండా తిట్లదాడి చేశారు. 'నేను పెద్ద పెద్ద ఇంగ్లీష్ చదువులు చదువుకోకపోయినా నాకు కామన్ సెన్స్ ఉంది.



2వ పేజీలో...

యూరియా కొరతపై

కాంగ్రెస్ వాయిదా **తీర్మానం**

కాంగ్రెస్ ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి



2వ పేజీలో...

విద్యుత్ ప్రమాద ఘటనపై

పూర్తిస్థాయి విచారణ

## చేపడతాం

మంత్రి శ్రీధర్ బాబు

# మాటల యుద్ధం..



మొదటిపేజీ తరువాయి...

అమెరికాలో బిచ్చం ఎత్తుకునేటోడు కూడా ఇంగ్లీష్ వస్తుంది.. బాత్‌రూంలు కడిగేటోడు కూడా ఇంగ్లిష్ మాట్లాడగుతుడు కానీ కామన్‌సెన్స్ ఉండాలి కదా' అంటూ కేటీఆర్‌ను టార్గెట్ చేశారు. అదే సమయంలో 'జపాన్, చైనా, జర్మనీ వాళ్లకు ఇంగ్లీష్ రాకపోయినా ప్రపంచాన్ని శాసిస్తున్నారు' అని తెలిపారు.రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య రాజకీయ ఘర్షణ కొత్తేమీ కాదు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత, బీఆర్‌ఎస్ నాయకత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్నాయి. కేటీఆర్ అమెరికాలో చదువుకుని ఉద్యోగం చేవాడు. కేటీఆర్ తరచూ ఆంగ్లంలో తన రాజకీయ వాదనలను వ్యక్తం చేస్తుంటారు. అందుకే రేవంత్ రెడ్డి ఇంగ్లీష్ చదువులు, కామన్ సెన్స్ గురించి ప్రస్తావించడం ద్వారా, కేటీఆర్ విద్యా అర్హతలను, ఆయన రాజకీయ శైలిని ఎద్దేవా చేశారు.రేవంత్ రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా కేటీఆర్‌ను వ్యక్తిగతంగా లక్ష్యం చేయడమే కాకుండా, తెలంగాణ ప్రజల్లో బీఆర్‌ఎస్‌పై వ్యతిరేక భావనను పెంచే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. కేటీఆర్‌ను 'విదేశీ శైలి' నాయకుడిగా చిత్రీకరించి, సామాన్య ప్రజలతో దూరం చేసే రాజకీయ వ్యూహంగా దీనిని చూడవచ్చు. ఆయన విదేశీ చదువుల ఒక రాజకీయ ఆయుధంగా ఉపయోగించినట్లు కనిపిస్తుంది. తెలంగాణలోని గ్రామీణ ఓటర్లలో ఎక్కువ మంది సామాన్య జ్ఞానాన్ని, స్థానిక సమస్యలపై శ్రద్ధను ఎక్కువగా విలువైనవిగా భావిస్తారు. ఈ సందర్భంలో, రేవంత్ వ్యాఖ్యలు కేటీఆర్‌ను 'అవగాహన లేని' నాయకుడిగా చూపించే ప్రయత్నంగా ఉన్నాయి. ఇక కేటీఆర్ స్పందన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను రాజకీయ డైవర్షన్‌గా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. ఇది రాజకీయంగా సున్నితమైన సమస్యల నుంచి దృష్టిని మరల్చే వ్యూహంగా ఉండవచ్చని ఆయన ఆరోపణలు సూచిస్తున్నాయి.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కేటీఆర్‌ను పరోక్షంగా లక్ష్యంగా చేసుకున్నాయని రాజకీయ విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలు కేవలం వ్యక్తిగత దాడి కంటే రాజకీయ వ్యూహంగా కనిపిస్తాయి, ఇవి బీఆర్‌ఎస్ నాయకత్వాన్ని బలహీనపరిచే లక్ష్యంతో చేసినట్లు పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో ఈ ఘర్షణ రాజకీయ వేదికను ఎలా ప్రభావితం చేస్తుందనేది చూడాలి.

పెద్ద పెద్ద ఇంగ్లీష్ చదువులు చదువుకోకపోయినా నాకు కామన్ సెన్స్ ఉంది. అమెరికాలో బిచ్చం ఎత్తుకునే వాడికి కూడా ఇంగ్లీష్ వస్తుంది.. కానీ జపాన్, చైనా, జర్మనీ వాళ్లకు ఇంగ్లీష్ రాకపోయినా ప్రపంచాన్ని శాసిస్తున్నారు ? రేవంత్ రెడ్డి

# యుద్ధం ముగించాల్సిందే..

మొదటిపేజీ తరువాయి...

ఈ పర్యటన గురించి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో జెలెన్స్కీ స్వయంగా వెల్లడించారు. "నేను ఇప్పటికే వాషింగ్టన్ చేరుకున్నాను. రేపు ట్రంప్‌తో, యూరోపియన్ నేతలతో సమావేశమవుతాను. ఈ యుద్ధాన్ని వేగంగా, నమ్మకంగా ముగించాలనే బలమైన కోరిక మా అందరిలో ఉంది. అయితే, ఈ శాంతి శాశ్వతంగా ఉండాలి" అని ఆయన పేర్కొన్నారు. గతంలో క్రిమియా, డాన్‌బాస్‌లను వదులుకోవాల్సి వచ్చినట్లుగానో, 1994లో విఫలమైన భద్రతా హామీల వంటిదిగానో ఈ శాంతి ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ సమావేశంపై యూరోపియన్ దేశాల్లో కొంత ఆందోళన వ్యక్తమవుతోంది. రష్యా అధ్యక్షుడు పుతిన్ డిమాండ్లకు అనుగుణంగా కొన్ని రాయితీలు ఇచ్చేలా జెలెన్స్కీపై ట్రంప్ ఒత్తిడి తీసుకురావచ్చని వారు భావిస్తున్నారు. క్రిమియాపై హక్కులను వదులుకోవడం, నాటోలో చేరబోమని హామీ ఇవ్వడం వంటి షరతులకు ఉక్రెయిన్‌ను అంగీకరింపజేసే ప్రయత్నం జరగవచ్చని వారు అనుమానిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, యూకే ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ వంటి అగ్రనేతలు జెలెన్స్కీతో పాటు వాషింగ్టన్ చేరుకున్నారు. ఈ భేటీ ద్వారా అమెరికా వైఖరిని స్పష్టంగా తెలుసుకోవాలని, ఉక్రెయిన్‌కు నమ్మకమైన భద్రతా హామీలు లభించేలా చూడాలని యూరప్ నేతలు లక్ష్యంగా పెట్టుకున్నారు. "మనం ఇప్పుడు రష్యా ముందు బలహీనంగా కనిపిస్తే, భవిష్యత్తులో మరిన్ని ఘర్షణలకు పునాది వేసినట్లే అవుతుంది" అని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ హెచ్చరించారు. ఉక్రెయిన్‌కు దీర్ఘకాలిక భద్రతా హామీలు, సైనిక, ఆర్థిక సహాయం కొనసాగింపు, రష్యాపై ఆంక్షల ఒత్తిడి వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉంటాయని జర్మనీ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. మరోవైపు, దొనెట్స్క్, సుమీ ప్రాంతాల్లో తమ సైనికులు విజయాలు సాధిస్తున్నారని జెలెన్స్కీ గుర్తుచేశారు. ఈ యుద్ధంలో తమకు మద్దతిస్తున్న అమెరికా, మిత్రదేశాలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో విషాదం

**అర్ధరాత్రి రథానికి విద్యుత్ షాక్**
**ఘటనాస్థలంలో ఐదుగురు..చికిత్స పొందుతూ ఒకరు మృతి**
**ఘటనపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం**
**5లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ప్రభుత్వం**
**ఘటనపై విచారం వ్యక్తం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**
**ఘటన దురదృష్టకమన్న కెటిఆర్, కవిత**

హైదరాబాద్, : రామంతాపూర్ గోకులే నగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు విషాదం నింపింది. ఇందులో మొత్తం ఆరురుగు దుర్మరణం చెందారు. రథానికి విద్యుత్ తీగలు తగిలి ఐదుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. కృష్ణాష్టమి కారణంగా ఆదివారం రాత్రి ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేశారు. అనంతరం యువకులు రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథం లాగుతున్న తొమ్మిది మందిలో ఐదుగురు అక్కడిక్కకడే మృతిచెందగా.. నలుగురు తీవ్రగాయాలతో బయటపడ్డారు. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకరు చికిత్స పొందుతూ మృతిం చెందారు. ఈ ఘటనతో రామంతపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. ఈ ఘటనతో ఒక్కసారిగా భయభ్రాంతులకు గురైన స్థానికులు వెంటనే తేరుకొని ప్రాథమిక చికిత్స చేపట్టి ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఐదుగురు మృతిచెందినట్లు- వైద్యులు ధ్రువీకరించారు. మరో నలుగురిని స్థానికంగా ఉన్న ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. మృతిచెందిన వారిలో కృష్ణయాదవ్ (21), సురేశ్ యాదవ్(34), శ్రీకాంత్‌రెడ్డి(35), రుద్రవికాస్(39), రాజేంద్రరెడ్డి(45)తో పాటు- మరొకరు ఉన్నట్లు- గుర్తించారు. వారి మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి గన్‌మెన్ శ్రీనివాస్ సైతం ఉన్నట్లుసమాచారం. రామంతాపూర్ ఘనటలో మృతిచెదిన బాధితులకు ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. అయితే ఈ ఘటనపై మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరో 100 మీటర్లలో శోభాయాత్ర ముగుస్తుందనగా ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటిస్తున్నామని.. గాయపడిన వారి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చారు. కేబుల్ వైర్ ద్వారా కరెంట్ సరఫరా జరిగి ఈ ప్రమాదం జరిగినట్లు- అధికారులు చెబుతున్నారని అన్నారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ ఘటనపై దర్యాప్తునకు ఆదేశాలు జారీ చేశారు. దర్యాప్తు నివేదిక వచ్చాక బాధ్యుతలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రేటర్ హైదరాబద్‌లో కేబుల్ వైర్లు, కరెంటు తీగలపై స్పెషల్ డ్రైవ్ కు ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. నలుగురిలో చికిత్స పొందుతూ.. ఒక వ్యక్తి మృతిచెందినట్లు- వైద్యులు వెల్లడించారు. ఉప్పల్ రామంతపూర్ గోకులే నగర్లో జరిగిన దుర్ఘటన గురించి విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా జరిగిన ఊరేగింపులో విద్యుత్ షాక్‌తో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఈ విషాదంలో కృష్ణ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, సురేష్ యాదవ్, రుద్ర వికాస్, రాజేంద్ర రెడ్డిలు మరణించడం హృదయ విదారకం ఘటన అని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు- ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు- చెప్పుకొచ్చారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు- చెప్పారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కేటీ-ఆర్ సూచించారు. రామంతాపూర్ గోకులే నగర్లో వైభవంగా సాగుతోన్న శ్రీకృష్ణుడి శోభాయాత్రలో విద్యుత్ షాక్‌తో ఐదుగురు భక్తులు మృతి చెందడం అత్యంత విషాదకరమని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు- ఆమె ప్రకటించారు. ప్రమాదంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించి భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. మృతి చెందిన వారి కుటు-ంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని పేర్కొన్నారు. గాయపడిన నలుగురికి మెరుగైన చికిత్స అందించాలని కవిత సూచించారు.

## విద్యుత్ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపడతాం

మొదటిపేజీ తరువాయి...

సికింద్రాబాద్: రామంతపూర్ కృష్ణాష్టమి వేడుకల్లో జరిగిన విద్యుత్ ప్రమాద ఘటనలో మృతి చెందిన ఐదుగురి డెడ్ బాడీలకు గాంధీ ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. విషయం తెలుసుకున్న మంత్రి శ్రీధర్ బాబు గాంధీ ఆసుపత్రికి చేరుకొని బాధిత కుటుంబాలను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సంవత్సరం జరుపుకునే వేడుకల్లో ప్రమాదం జరగడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున నష్టపరిహారం అందిస్తామని చెప్పారు. గాయలైన వారికి కూడా ప్రభుత్వం తరపున సహాయం అందిస్తామన్నారు. షాక్ సర్క్యూట్ ప్రమాద ఘటనపై పూర్తిస్థాయి విచారణ చేపట్టామన్నారు. దీనిని సింపుల్ గా తీసుకోమని విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మంత్రి వెంట మేడ్చల్ జిల్లా కలెక్టర్ మను చౌదరి, డీఎంఈ నరేంద్ర కుమార్ లు ఉన్నారు.

# రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు




మొదటిపేజీ తరువాయి...

వాషింగ్టన్: రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న విషయంలో భారత్‌పై అమెరికా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ చర్యలను తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య హోదాపై ప్రభావం పడుతుందని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో హెచ్చరించారు. అయితే, ఈ ఆరోపణలను భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఖండించింది. తమను అన్యాయంగా లక్ష్యంగా చేసుకుంటున్నారని, అమెరికా సహా ఐరోపా దేశాలు కూడా రష్యాతో ఇప్పటికీ వాణిజ్యం చేస్తున్నాయని గుర్తు చేసింది. 'ఫైనాన్షియల్ టైమ్స్' పత్రికలో రాసిన ఒక వ్యాసంలో పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు కొనడం వల్ల, పరోక్షంగా ఉక్రెయిన్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి నిధులు సమకూరుస్తున్నట్టే అవుతుందని ఆయన ఆరోపించారు. "భారత్ ఒకే సమయంలో రష్యా, చైనాలతో సన్నిహితంగా మెలుగుతోంది. అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిగా కొనసాగాలనుకుంటే, అందుకు తగినట్టుగా భారత్ ప్రవర్తించడం మొదలుపెట్టాలి" అని ఆయన స్పష్టం చేశారు. నవారో చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పందిస్తూ, తమ దేశ ప్రయోజనాలకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. కేవలం భారత్‌ను మాత్రమే లక్ష్యంగా చేసుకోవడం సరికాదని, అమెరికా, ఐరోపా సమాఖ్య దేశాలు కూడా రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్న విషయాన్ని ప్రస్తావించింది. ఈ పరిణామంతో ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన విభేదాలు మరోసారి బహిర్గతమయ్యాయి.భారత్-అమెరికా మధ్య 25-29 తేదీల్లో జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దయిన తర్వాత పీటర్ నవారో ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో ట్రంప్ విధించిన అదనపు టారిఫ్‌లు ఈ నెల 27 నుంచి అమలులోకి రానున్నాయి. దీంతో భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50 శాతానికి చేరనున్నాయి.

# యూరియా కొరతపై కాంగ్రెస్ వాయిదా తీర్మానం

మొదటిపేజీ తరువాయి...

న్యూఢిల్లీ, : దేశవ్యాప్తంగా మరోమారు యూరియా కొరతల ఆందోళన కనిపిస్తోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉంది. రైతుల క్యూలో నిలబడి యూరియా కోసం పడిగాపులు కాస్తున్నారు. అయితే రాష్ట్రంలో గత కొన్ని నెలలుగా యూరియా కొరత తీవ్ర దుమారం రేపుతుంది. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు వివక్షత చూపిస్తూ.. యూరియా ఇవ్వడం లేదని అధికార పార్టీ నేతలు ఆరోపిస్తుంటే.. అధికారంలో ఉన్న నేతలు యూరియాను బ్లాక్‌లో అమ్ముకున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నాయి. ఏది ఎలా పోయినా.. రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నది వాస్తవం. అది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యమో, కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమో తెలియక రైతులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటు-లో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్‌కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు- ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు- ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు- వెల్లడించారు. జూన్‌లో రావాల్సిన నైరుతి రుతుపవణాలు ముందుగానే ఈ ఏడాది మే 26న రాష్ట్రానికి వచ్చాయని, దాని వల్ల పంటలు వేయడం మొదలుపెట్టిన రైతులకు సకాలంలో యూరియా అందకపోవడంతో ఆ ప్రభావం పంటలపై తీవ్రంగా పడుతోందని వివరించారు. రాష్ట్రంలో ఉత్పన్నమైన పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని యూరియా కొరత అంశాన్ని లేవనెత్తేందుకు తనకు అనుమతి ఇవ్వాలని చామల కిరణ్ కుమార్ కోరారు.ఈ యూరియా కొరత రైతన్నల వర్షాకాల పంట కలలను చిదిమేయకముందే పరిష్కారం అవుతుందని ఆశిద్దాం.

# మత ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వడం లేదు



మొదటిపేజీ తరువాయి...

గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్‌గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్‌ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం అన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నకు సముచిత గౌరవం ఇవ్వడమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పారు. హుస్నాబాద్‌లోని పాపన్న కోటను లీజుకు ఇచ్చిందని, తాము అయితే ఆ కోటను సంరక్షించడానికి చర్యలు ప్రారంభించామని వెల్లడించారు. హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్‌ను పోటీ-చేయించడం కూడా అదే భావనలోనుంచే జరిగిందని అన్నారు. గాంధీ కుటుంబాన్ని దేశానికి గొప్ప వరంగా అభివర్ణిస్తూ.. వారిచ్చే హామీ శిలాశాసనం లాంటిదేనని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ సూచించినట్లు-గా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంగా పెట్టుకుని ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ దిశగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణనను నిబద్ధతతో పూర్తి చేసామని, తాము చేసిన సర్వేలో తప్పు ఎక్కడ ఉందో చూపించమని అసెంబ్లీలోనే సవాల్ చేశామని ఆయన పేర్కొన్నారు. రిజర్వేషన్ల అమలుకు సంబంధించి తీసుకున్న రాజకీయ, న్యాయ చర్యలను సీఎం వివరించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపినప్పటికీ అది ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉందని చెప్పారు. తాము తెచ్చిన ఆర్డినెన్స్‌ను గవర్నర్ ఆమోదించకుండా రాష్ట్రపతికి పంపించారని, కేంద్ర స్థాయిలో దానికి ఆమోదం వచ్చేలా చూడాల్సిన కేంద్ర నేతలు వాదనలతో కాలం గడుపుతున్నారని ఆక్షేపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం చేసిన చట్టమే ప్రస్తుతం 50 శాతం దాటి రిజర్వేషన్లు ఇవ్వడంలో అడ్డంకిగా మారిందని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవని స్పష్టం చేశారు. తాము పంపిన బిల్లు గానీ, ఆర్డినెన్స్ గానీ మతాధారిత రిజర్వేషన్లను ప్రతిపాదించలేదని సీఎం స్పష్టం చేశారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపి మధుయాష్కీ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మరోమారు సబితకు హైకోర్టు నోటీసులు

మొదటిపేజీ తరువాయి...

ఈక్రమంలో కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు-సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు-జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు- అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీ-వల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్దనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్‌రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ ఇచ్చింది.

# వికాస్ నగర్‌లో ఘనంగా బంజారా తీజ్ ఉత్సవాలు



హనుమకొండ, ఆగస్టు 18 (న్యూస్):

వికాస్ నగర్‌లో ఆరు రోజులుగా జరుగుతున్న బంజారా తీజ్ ఉత్సవాలు పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. బంజారా సాంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలతో తీజ్ ప్రాంగణం దద్దరిల్లిపోతోంది.

బంజారా బాలికలు, ఆడబిడ్డలు, కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొని సాంస్కృతిక కార్యక్రమాలను ఆస్వాదిస్తున్నారు. రోజురోజుకు సందర్శకుల సంఖ్య పెరుగుతూ, ప్రజల ఆదరణ పొందుతున్నాయని తీజ్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

200 బుట్టలలో వేసిన గోధుమలు మొలకెత్తి అందరినీ ఆకట్టుకుంటున్నాయి. ప్రకృతి పండుగలా తీజ్ ఉత్సవాలు సాగుతుండడం ఆనందకరంగా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈనెల 20న డమోళి, 21న తీజ్ నిమజ్జనాన్ని వేలాదిమంది పాల్గొనే మహా ర్యాలీగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

తీజ్ ఉత్సవ కమిటీ నాయకులు వీఎన్ నాయక్, జాటోత్ కిషన్ నాయక్, గుగులోత్ వీరమ్మ, గోపి సింగ్ నాయక్, వాంబుడోత్ వీరన్న నాయక్, వాంకుడోత్ అమ్మనాయక్, ధరం సోత్ అనసూయ, లావుడియా రాజు నాయక్, బానోత్ వసంత్ నాయక్, పోరికా అర్పిత, మూడు రమేష్ నాయక్, అజ్మీరా వెంకట్ నాయక్, జాటోత్ సమ్మూలాల్ నాయక్, మాలోత్ రఘురాం నాయక్, పోరిక రామన్న నాయక్, భూఖ్య శ్రావణ్ నాయక్, బానోత్ దిలీప్ నాయక్, బానోత్ ప్రవీణ్ నాయక్, బానోత్ సోనీ, పోరికా రమేష్ నాయక్, బానోత్ భాస్కర్ నాయక్, లావుడియా శ్రీను నాయక్, ధరావత్ బాలు నాయక్ తదితరులు ఈ వివరాలు వెల్లడించారు.

# ఇచ్చోడ మండలంలో వర్షాకాల ఆరోగ్య శిబిరం




రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇచ్చోడ మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో TTWRJC BOYS హాస్టల్ మరియు అడిగామా బి గ్రామం లో Medical & Health Camp నిర్వహించారు.

ఈ సందర్భంగా అడిగామా బి గ్రామంలో ఒకరు డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్నట్లు గుర్తించి, వారి ఇంట్లో ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందించారు. అలాగే వర్షాకాలంలో సాధారణంగా వచ్చే జలుబు, దగ్గు, జ్వరం వంటి వ్యాధులను గుర్తించి మందులు పంపిణీ చేశారు. రక్తపోటు (BP), మధుమేహం (Sugar) వంటి వ్యాధులను గుర్తించి అవసరమైన చికిత్స అందించారు.

గర్భిణీ స్త్రీలు సక్రమంగా మందులు వాడాలని సూచించారు. అదేవిధంగా ఇళ్ల చుట్టూ నీళ్లు నిల్వ ఉండే ప్రదేశాలు, ట్యాంకులు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలలో దోమల లార్వాలను గుర్తించి తొలగించారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా వంటి దోమల ద్వారా వచ్చే వ్యాధులపై అవగాహన కల్పించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు.

ఈ కార్యక్రమంలో ప్రశాంత్ (MLHP), PHN రాజు భాయ్, ఉత్తం (HS) రాథోడ్ కైలాష్, సుభాష్ (Health Assistant), వసంత్ సుభాష్ (Breeding Chakkar's) మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యక్ష సాక్షిని బెదిరించిన వ్యక్తి అరెస్ట్



రిపబ్లిక్ హిందుస్థాన్, ఆదిలాబాద్ : హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి అయిన తనను నిందితుడు బెదిరించినట్లు ఆదివారం రోజున షేక్ మొహమ్మద్ అలీ అనే వ్యక్తి ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేశారు.

తాను Cr.No.230/2023 హత్య కేసులో ప్రత్యక్ష సాక్షి కావడంతో, తాను సాక్ష్యం ఇస్తే నిందితుడికి శిక్ష పడుతుందని తెలుసుకున్న వనాలే పాండురంగ్ అనే వ్యక్తి తన ఇంటికి వచ్చి "నువ్వు సాక్ష్యం ఇస్తే నిన్ను, నీ కుటుంబ సభ్యులను చంపేస్తాను" అని బెదిరించాడని తెలిపారు. ఈ ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి, నిందితుడిని అరెస్ట్ చేసి 18-08-2025 న రిమాండ్‌కు తరలించారు.

ప్రత్యక్ష సాక్షులను ఎవరు బెదిరించినా లేదా ప్రలోభ పెట్టినా వారిపై కఠిన చర్యలు తీసుకుని జైలుకు పంపిస్తామని ఇచ్చోడ సీఐ బి. రాజు తెలిపారు.

# విద్యార్థుల సమస్యలు పరిష్కరించండి

- సోషల్ వర్కర్ ముబారక్



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఇచ్చోడ : మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, పాఠశాలలో సానిటేషన్ నిర్వహించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని సోషల్ వర్కర్ ముబారక్ గ్రామపంచాయతీ ఈఓ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల కేంద్రంలో కోతుల బెడద, కుక్కల బెడద ఎక్కువైందని పాఠశాలలకు వెళ్లే విద్యార్థినులపై కోతులు దాడి చేయడంతో విద్యార్థినులు ప్రమాదానికి గురవుతున్నారని అన్నారు. మండల కేంద్రంలో కోతుల బెడద, కుక్కల బెడదను నివారించడానికి చర్యలు చేపట్టాలన్నారు. మండల కేంద్రంలోని ఇస్లాంపుర , రంజాన్ పుర, మస్జిద్ గల్లీ కాలనీలు మురికి నీరుతో దుర్గంధం వెదజల్లుతున్నాయని వెంటనే సానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాంతాలన్నీ వరద నీరుతో జలమయం అయ్యాయని, మురికి నీరు ఇండ్లలోకి చేరి దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని వెంటనే దోమలు వృద్ధి చెందకుండా బ్లీచింగ్ పౌడర్, ఫాగింగ్ మిషన్ తో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కాలనీలలో పలుచోట్ల విద్యుత్ సమస్యలు ఉన్నాయని వాటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్‌లో మహిళపై అత్యాచారం, దోపిడీ, హత్యాయత్నం కేసు — నిందితుడు అరెస్ట్

హిందుస్థాన్ , ఆదిలాబాద్ జిల్లా, ఆగస్టు 19, 2025:

ఆదిలాబాద్ పట్టణంలో ఈనెల 8వ తేదీన మహిళ యాచకురాలిపై అత్యాచారం, దోపిడీ, హత్యాయత్నానికి పాల్పడిన గుడిహత్నూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కూలీ పని చేసుకునే నిందితుడు మాదవి నగేష్ @ నాగోరావు @ నాగేశ్వర్ (25) ను పోలీసులు అరెస్ట్ చేశారు.

పోలీసులు సోమవారం రోజు ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా అనుమానాస్పదంగా కనిపించిన నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరానికి పాల్పడిన విషయం ధృవీకరించబడిందని తెలిపారు.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ సూచనల మేరకు ఎలాంటి ఆధారాలు లేకున్నా ఆరు ప్రత్యేక బృందాలు




ఏర్పాటు చేసి, మహారాష్ట్ర-తెలంగాణ రాష్ట్రాల 40 పోలీస్ స్టేషన్లలో గాలింపు చేపట్టగా, ఈరోజు నిందితుడు పట్టుబడ్డాడు.

నిందితుడు మూడు సంవత్సరాల క్రితం భార్య నుండి విడిపోయి ఆదిలాబాద్‌లో కూలీగా పనిచేస్తున్నాడు. ఆగస్టు 8వ తేదీ రాత్రి మద్యం సేవించి కామావేశంతో మహిళపై అత్యాచారం చేసి, దాడి చేయగా ఆమె తలకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం ఆమె వద్ద నుంచి రూ.300 దోచుకున్నాడు. తర్వాత రైల్వే స్టేషన్ ద్వారా పర్లి వైద్యనాథ్ ట్రైన్ మార్గంలో పారిపోయినట్లు పోలీసులు తెలిపారు.

నిందితుడిపై హత్యాయత్నం, అత్యాచారం, దోపిడీ కేసులు నమోదు చేశారు. ఈ కేసు ఛేదనలో కీలక పాత్ర పోషించిన ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, సిబ్బంది కైసర్ ఏఎస్ఐ, కానిస్టేబుల్స్ అశోక్, కరీం, రుక్మారెడ్డి, హనుమంతులు ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.